
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక





ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 149 | గురువారం 24 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# వర్షపు నీరు వృథా కానీయొద్దు

### ప్రవాహాలతో రిజర్వాయర్లు, చెరువులు నింపాలి

### వర్షాలు, నీటి ప్రవాహాలపై ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు



**(అంకుశం, అమరావతి, సెప్టెంబరు 24):**

వర్షాల కారణంగా వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్ని నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కష్ణా, గోదావరి డెల్టాలోని రిజర్వాయర్లతో పాటు పరిధిలో ఉన్న వివిధ నీటి వనరుల్ని కూడా నింపాలని స్పష్టం చేశారు. రియల్‌టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఏఐ ఆధారిత సాంకేతికత వినియోగం, డేటా అనలిటిక్స్, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే వ్యూహాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్ష ప్రభావంపై సీఎం చర్చించారు. తీవ్ర వాయుగుండం కారణంగా రాష్ట్రంలో గడచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూగర్భజలాలు కొంత మేర పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రకాశం బ్యారేజి సహా మున్నేరు సహా ఇతర క్యాచ్ మెంట్ ఏరియా నుంచి 11 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని అన్నారు. ప్రాజెక్టుల దిగువన ఉన్న అన్ని నీటి వనరుల్లో వర్షపు నీటిని నిల్వ చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. అవసరమైన చోట మోటార్లను వాడి నీటిని లిఫ్ట్ చేయాలని స్పష్టం చేశారు. గోదావరి నుంచి వస్తున్న ప్రవాహాల ద్వారా 24 టీఎంసీల నీటిని ఏలేరు రిజర్వాయర్ నింపాలని స్పష్టం చేశారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకూ నీటి వనరుల్లోకి నీటిని పంపాలన్నారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో వర్షాలు అధికంగా నమోదు అయ్యాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం, కాకినాడ, ఉభయగోదావరి, ఏలూరు, కష్ణా, ఎన్టీఆర్ సహా వివిధ జిల్లాల్లో తీవ్ర వర్ష ప్రభావం కనిపించిందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న వర్షాలు, గాలుల తీవ్రత, నదులు--వాగుల్లో పెరుగుతున్న ప్రవాహాలు, రిజర్వాయర్లలోకి చేరుతున్న వరద నీరు, రాబోయే రోజుల్లో అంచనా వేసిన వర్షపాతంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. తాజా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు - మిగతా 2లో

### నష్టపోయిన వారికి

## తక్షణం పరిహారం అందించేలా చర్యలు

- కాకినాడ జిల్లాలో కుండపోత వర్షాలు.. అధికారులకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు
- కాకినాడ జిల్లాలో భారీ వర్షాలపై కలెక్టర్‌తో ఫోన్‌లో సమీక్షించిన పవన్ కల్యాణ్



## 1న మధ్యాహ్నం నుంచి ఇంటింటికీ పింఛన్ల పంపిణీ

### రూ.2,692.34 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

### బ్యాంకుల సెలవులున్నా పింఛనుదారులకు ఇబ్బంది కలగనివ్వం

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 24):**

రాష్ట్రంలో 61.80 లక్షల మంది పింఛనుదారులకు అక్టోబర్ 1న పింఛన్లు అందజేసేందుకు ప్రభుత్వం రూ.2,692.34 కోట్ల విడుదల చేసిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విడుదల చేసే మొత్తం నిధుల్లో రూ.2,675.63 కోట్లను సంబంధిత స్వర్ణ గ్రామం / స్వర్ణ వార్డు పింఛను బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని.. రూ.16.65 కోట్లను పింఛనుదారుల బ్యాంకు ఖాతాల్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా నేరుగా జమ చేస్తారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, విధానం ద్వారా ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఈఆఖీ ద్వారా పింఛన్లను జమ చేసే ప్రక్రియను విజయనగరం జిల్లా గజపతినగరం మండలంలో పైలట్ ప్రాతిపదికన అమలు చేస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. ఇందుకోసం ఈ మండలంలోని పింఛనుదారుల ఖాతాల్లో రూ.0.06 కోట్లు నేరుగా జమ కానున్నట్టు మంత్రి కొండపల్లి తెలిపారు. సెప్టెంబర్ 26వ తేదీ శనివారం బ్యాంకు సెలవు కావడం, అలాగే సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల - మిగతా 2లో

# ఏపీకి ఖ్యాతి తెచ్చేలా విశాఖ పెట్టుబడుల సదస్సు




### 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకూ శంకుస్థాపన

### పార్టనర్షిప్ సమ్మిట్ సన్నాహకాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 24):**

పార్టనర్షిప్ సమ్మిట్--2026కు సన్నాహకంగా రాష్ట్రంలో ఐదు ప్రాంతాల్లో 5 రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, అనంతపురం, తిరుపతిలో రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని, ప్రాజెక్టులకు ఎంవోయూలు జరగాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఆయా ప్రాంతాల ప్రత్యేకతలు, పెట్టుబడి అవకాశాలను దష్టిలో ఉంచుకుని చర్చలు నిర్వహించాలన్నారు. విశాఖపట్నంలో నవంబర్ 12, 13 తేదీల్లో నిర్వహించనున్న 31వ సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్--2026కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సన్నాహక కార్యక్రమాలపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. భాగస్వామ్య సదస్సు కేవలం ఎంవోయూల కోసం కాకుండా... ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తినింపేలా, ఏపీ బ్రాండింగ్ మరింత పెరిగేలా నిర్వహించాలన్నారు. అలాగే పెట్టుబడులతో పాటు... మిగిలిన అంశాలపైనా సదస్సులో చర్చ జరగాలన్నారు. ప్రతీ రీజినల్ కాన్ఫరెన్స్‌లో ఎంఎస్ఎంఈ షోకేస్ పేరుతో ప్రోత్సాహం అందించాలని సీఎం సూచించారు. అలాగే, స్టార్టప్‌లకు పెట్టుబడులు పెట్టేవారి కోసం వినూత్నంగా షార్క్ ట్యాంక్ అనే విధానాన్ని ప్రవేశ పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను రీజినల్ కాన్ఫరెన్సులకు అనుసంధానం చేయాలన్నారు. భాగస్వామ్య సదస్సుకు ముందుగానే మరో 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన జరిగేలా కార్యాచరణ చేపట్టాలని చెప్పారు. పాఠశాల విద్యార్థులు స్టార్టప్ ఆలోచనలు చేసేలా రీజినల్ సమ్మిట్ ఉండాలని, 7వ తరగతి నుంచే విద్యార్థులకు ప్రేరణ ఇచ్చేలా ఎంట్రప్రెన్యూర్షిప్‌కు - మిగతా 2లో

### స్థానిక సంస్థల ఎన్నికల్లో

## వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం

### జడ్పీటీసీ స్థానాలన్నీ గెలుస్తాం.. కూటమి పాలనను అంతమొందిద్దాం

### వైస్సార్సీపీ శ్రేణులకు మాజీ మంత్రి శింగణమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ పిలుపు

**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని మాజీ మంత్రి, శింగణమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ పిలుపునిచ్చారు. బుక్కరాయసముద్రం మండలం బొమ్మలాటపల్లి గ్రామ సమీపంలోని ఎర్రిస్వామి తాత - మిగతా 2లో



అంకుశం
సాయంకాలం దినపత్రిక
గురువారం 24 సెప్టెంబర్ 2026

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం





-మొదటిపేజీ తరువాయి

కళ్యాణ మండపంలోస్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాలపై వైఎస్సార్‌సీపీ శ్రేణులతో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిశీలకు ఎల్‌ఎం మోహన్ రెడ్డి తో పాటు మండల అధ్యక్షుడు, నియోజకవర్గ యువ నాయకుడు డాక్టర్ సాకే రిత్విక్, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాలు, పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై పోరాటం తదితర అంశాలపై మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరేయడానికి నాయకులు, ప్రతి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. శింగణమల నియోజకవర్గంలో జడ్పీటీసీ స్థానాలన్నింటినీ గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. "కూటమి అరాచక పాలనను అంతమొందిద్దాం.. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండాలను ఎగరేద్దాం. జడ్పీటీసీ స్థానాలన్నింటినీ గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి" అని డా. సాకే శైలజానాథ్ పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, ప్రజల తరఫున పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు. నియోజకవర్గ పరిశీలకులు ఎల్ ఎం మోహన్ రెడ్డి మాట్లాడుతూ... మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి అన్ని మండలాలను కైవసం చేసుకోవాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకోవడానికి మనం అందరం కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో డాక్టర్ శైలజానాథ్ గెలవడం తథ్యం అన్నారు. అనంతరం ఐడి కార్డులను పంపిణీ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై బీజేపీ

భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులకు అధిష్ఠానం రాష్ట్రాల బాధ్యతలను అప్పగించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జిలను, కో-ఇన్‌ఛార్జిలను నియమించింది. ఏపీకి ఇన్‌ఛార్జ్?గా అరవింద్ భదౌరియా, తెలంగాణ ఇన్‌ఛార్జ్?గా సునీల్ భన్సల్‌ను నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బంగాల్ బాధ్యతలను కూడా సునీల్ భన్సల్‌కు అప్పగించారు. అనిల్ బలూని బీజేపీ కమ్యూనికేషన్ సెల్ కో-ఆర్డినేటర్‌గా, ఆశిష్ అగర్వాల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ చేసిన ఈ నియామకాలన్నీ తక్షణమే అమల్లోకి వస్తాయి అని పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. దేశ రాజధాని దిల్లీకి వినయ్ సహస్రబుద్ధేను ఇన్‌ఛార్జిగా నియమించారు. సీనియర్ బీజేపీ నేత వినయ్ సహస్రబుద్ధే దిల్లీకి ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించనుండగా, జమ్‌యాంగ్ సెరింగ్ నామ్‌గ్యాల్, దర్శన జర్దోష్ సహ-ఇన్‌ఛార్జ్‌లుగా ఉంటారు. హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు స్మృతి ఇరానీ ఇన్‌ఛార్జ్?గా వ్యవహరించనున్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి ఒడిశా ఇన్‌ఛార్జ్?గా బాధ్యతలు అప్పగించారు. పార్టీ ఉపాధ్యక్షుడు రామ్ మాధవ్‌కు తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలపైన బీజేపీ దృష్టి సారించారు. ఈ మేరకు బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్



తావ్డేను ఉత్తరప్రదేశ్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. జగదీష్ పటేల్, మేధా కులకర్ణి, ప్రదీప్ వర్మ, ఆనంద్ ఓజా సహ-ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరిస్తారు. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న మరో రాష్ట్రమైన గుజరాత్‌కు రాజ్యసభ ఎంపీ తరుణ్ చుగ్ ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. పంజాబ్‌తో పాటు జమ్మూ కాశ్మీర్‌కు సతీష్ పూనియాను ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. దిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా, రాజ్యసభ ఎంపీ అల్కా గుర్జార్‌లను సహ-ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. అటు ఎన్నికలు జరిగే మణిపుర్ బాధ్యతలను అసోంకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజీవ్ రాయ్‌కు అప్పగించారు. కేంద్ర మాజీ మంత్రి భారతీ ప్రవీణ్ పవార్‌కు గోవా బాధ్యతలు అప్పగించారు.

బీజేపీ ఉపాధ్యక్షుడు బైజయంతి జై పాండాను మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గా నియమించగా, అమిత్ మాలవీయ, సదానంద షెట్ తనవాడే, కమల్‌జీత్ సెహ్రావత్ సహ-ఇన్‌ఛార్జ్‌లుగా నియమితులయ్యారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్మృతి ఇరానీకి హరియాణ, ఛత్తీస్‌గఢ్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించగా, మరో జాతీయ ప్రధాన కార్యదర్శి హరీష్ ద్వివేది బిహార్, కర్ణాటక రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారు. జాతీయ కార్యదర్శి స్వదేశ్ సింగ్ సహ-ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారు. త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లవ్ కుమార్ దేబ్‌ను మధ్యప్రదేశ్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు.

**కొత్త టీమ్‌తో ఎన్నికల వ్యూహం**

ఇదిలా ఉండగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కొత్త టీమ్‌ను ఇటీవలె ప్రకటించారు. అనుభవజ్ఞులతో పాటు యువ నాయకులకు ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త బృందాన్ని నియమించారు. జాతీయ ప్రధాన కార్యదర్శులుగా అమేఠీ మాజీ ఎంపీ స్మృతి ఇరానీ, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్, సునీల్ బన్సల్, వినోద్ తావ్డే, సతీశ్ పూనియా, గజేంద్ర పటేల్, హరీశ్ ద్వివేది, సంజయ్ భాటియాలకు కీలక బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో పలువురు సీనియర్ నేతలను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించారు. మాజీ రాజస్థాన్ సీఎం వసుంధరా రాజే, మాజీ ఉత్తరాఖండ్ సీఎం తీరథ్ సింగ్ రావత్, రామ్ మాధవ్, బైజయంత్ పాండా, డీ పురందేశ్వరి తదితరులకు ఈ జాబితాలో చోటు దక్కింది. మొత్తం 13 మంది కొత్త ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలు ఉండటం విశేషం.

# సరిహద్దు ఉగ్రవాదాన్ని పరిష్కరించాలి!

భారత్ అంతర్గత విషయాలపై మాట్లాడే అధికారం ఌ×జకి లేదని విదేశాంగ శాఖ తేల్చిచెప్పింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు పూర్తిగా భారత్‌లో అంతర్భాగమని, రాజకీయ ప్రేరేపిత ప్రచారాలతో ఈ వాస్తవాన్ని ఎప్పటికీ మార్చలేరని భారత విదేశాంగ శాఖ కుండబద్దలు కొట్టింది. న్యూయార్క్‌లో జరిగిన ఌ×జ కాంటాక్ట్ గ్రూప్ భేటీకి అజర్‌బైజాన్, పాకిస్థాన్, తుర్కియే, సౌదీ అరేబియా, నైగర్ విదేశాంగమంత్రులు హాజరయ్యారు. సమావేశం తర్వాత విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో భారత్‌కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను విదేశాంగ శాఖ తోసిపుచ్చింది. ప్రేరేపిత కథనాలను ఌ×జ పదేపదే సమర్థించడం ఆ సంస్థ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతోందని విమర్శించింది. తప్పుడు ప్రచారానికి వేదిక కల్పించడం మానుకొని ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న పాకిస్థాన్‌కు సరైన సలహా ఇవ్వాలని ఌ×జకి సూచించింది.

ఇందుకు సంబంధించి విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ పోస్టులో స్పందించారు. "భారతదేశానికి పూర్తిగా అంతర్గతమైన విషయాలపై తీర్పు చెప్పడానికి ఌ×జకి ఎటువంటి అధికారమూ లేదు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు భారత్?లో అంతర్భాగం. రాజకీయ ప్రయోజనాల కోసం ఎంతగా ప్రచారం చేసినా ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరు" అని తేల్చి చెప్పారు.? వ్యతిరేక ప్రచారాల కోసం తమ వేదికను ఉపయోగించుకోవద్దని, దానికి బదులుగా ఈ ప్రాంతంలో అస్థిరతకు మూలకారణమైన సరిహద్దు ఉగ్రవాదాన్ని పరిష్కరించాలని భారత్? ఓఐసీని కోరింది. "భారత్?పై బురదజల్లేందుకు పాకిస్థాన్‌కు అవకాశం ఇవ్వడానికి బదులుగా, ఆ దేశానికి తగిన బుద్ధి చెప్పాలి. సరిహద్దు




ఉగ్రవాదానికి మద్దతు ఇస్తూ, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న రికార్డు పాకిస్థాన్‌కు ఉంది. తొలుత పాకిస్థాన్ తన భూభాగంలో ఉన్న ఉగ్రవాద ముప్పుపై దృష్టి సారించి, అంతర్గత సమస్యలను పరిష్కరించుకునేలా ఓఐసీ కౌన్సిలింగ్ ఇవ్వాలి" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**పరిస్థితులు దారుణంగా ఉన్నాయి!**

గతేడాది మే నెలలో జరిగిన పహల్గాం దాడికి వ్యతిరేకంగా భారత్ జరిపిన సైనిక చర్యను ఈ కూటమి తప్పుబట్టిందని భారత్ పేర్కొంది. ఉగ్రవాదాన్ని సమర్థిస్తూ, పాకిస్థాన్ ప్రభుత్వానికి సంఘీభావం తెలపడం ఓఐసీ పక్షపాత వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించింది. అంతేకాకుండా, పాక్? ఆక్రమిత జమ్మూకశ్మీర్, గిల్గిట్-బాల్టిస్థాన్?లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, ముఖ్యంగా, పెరుగుతున్న ఇంధన ధరలు, బలహీనమైన పర్యటక కార్యకలాపాలు, దీర్ఘకాలిక ఆంక్షల కారణంగా అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాక్? ఆక్రమిత జమ్మూకశ్మీర్ నివాసితులు, వ్యాపారాలు, విద్యార్థులపై ప్రభావం చూపుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలు, పర్యాటకం మాత్రమే ఈ ప్రాంతానికి ప్రధాన ఉపాధి వనరులుగా మిగిలిపోవడంతో పరిస్థితి మరింత కష్టంగా మారిందని పీఓకే స్థానిక నివాసి పేర్కొన్నారు. "పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోంది. లాక్‌డౌన్ ఉంది, ద్రవ్యోల్బణం కూడా పెరుగుతోంది. ఇటీవల పెట్రోల్ ధరల పెరుగుదల జీవన వ్యయాన్ని మరింత పెంచింది. 90 రోజులు గడిచినా, పీఓకేలో ఇప్పటికీ ఇంటర్నెట్ సేవలు లేవు. మొబైల్ సేవలకు అంతరాయం కలగడంతో ప్రజలు కాల్స్ చేసుకోవడం కూడా కష్టంగా మారింది" అని హమీద్ అన్నారు. అయితే, జూన్ నుంచి పీఓకేలో పదేపదే జరుగుతున్న నిరసనలతో పాటు ఆర్థిక ఒత్తిళ్లు కూడా తలెత్తాయి. ఈ నిరసనల్లో ధరలు, విద్యుత్ ఖర్చులు, విద్య ఇతర ప్రాథమిక సమస్యలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాక్ ఆక్రమిత జమ్మూకశ్మీర్ మానవ హక్కుల మండలి, ముఖ్యంగా రావల్‌కోట్, పూంచ్, సుధనూటి జిల్లాల్లో 100 రోజులుగా కొనసాగుతున్న నిరసనలు, అశాంతిపై ఇటీవల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కౌన్సిల్ పోస్ట్ ప్రకారం, ఈ దీర్ఘకాలిక పరిస్థితి అనిశ్చితిని సృష్టించిందని, పీఓకే అంతటా విస్తృత ప్రభావాన్ని చూపుతోందని తెలిసింది.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేద్దాం

**జనసేన ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ కుమార్**



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 24 :** ఉరవకొండ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేద్దామని జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ గౌతం కుమార్ పిలుపునిచ్చారు.నియోజకవర్గ కేంద్రంలో జనసేన మండల అధ్యక్షులు, నాయకుల కీలక సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గౌతం కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ కార్యకర్తలే జనసేనకు బలమని, కష్టపడే ప్రతి కార్యకర్తకు అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే ఉరవకొండ నియోజకవర్గంలో జనసేన సత్తా చాటవచ్చని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మండల అధ్యక్షులు చంద్రశేఖర్,కేశవ్,గోపాల్,నాగేష్‌తో పాటు పలువురు నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఉరవకొండ రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన ఎం.ఈరన్న



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 24 :** ఉరవకొండ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.ఈరన్న గురువారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన చిన్న గౌస్ పదవీ విరమణ అనంతరం ఖాళీగా ఉన్న స్థానంలో ఈరన్న నియమితులై బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ రూరల్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమాలు, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు,పోలీసుల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు కృషి చేస్తామని సీఐ ఎం.ఈరన్న తెలిపారు.

## వర్షపు నీరు వృథా కానీయొద్దు

-మొదటిపేజీ తరువాయి

చర్యలు చేపట్టేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల ప్రభావంతో గోదావరి బేసిన్‌లోని శబరి, ఇంద్రావతి, ఏలేరు, తాండవ, ఎర్రకాల్వ, పంపా, మేఘాద్రిగడ్డ తదితర రిజర్వాయర్లకు భారీగా వరద నీరు చేరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఏలేరు రిజర్వాయర్‌కు 21,200--26,500 క్యూసెక్కుల మేర, తాండవకు 6,000--7,500 క్యూసెక్కులు, మేఘాద్రిగడ్డకు 2,400--3,000 క్యూసెక్కులు, పంపాకు 3,100--3,875 క్యూసెక్కులు వరకు ఇన్‌ఫ్లో వస్తుందని అంచనా వేస్తున్నారు. ఉత్తర కోస్తా రిజర్వాయర్లకు కూడా రాబోయే రోజుల్లో ఇన్‌ఫ్లో గణనీయంగా పెరుగుతుందని వెల్లడించారు. నాగావళి--వంశధార బేసిన్లలో వర్షాల ప్రభావంతో ప్రవాహాలు పెరగనున్నాయని వివరిచారు. గొట్టా బ్యారేజీకి సెప్టెంబర్ 25 ఉదయం నాటికి వార్నింగ్ లెవల్--1 చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. భద్రాచలం వద్ద సెప్టెంబర్ 26 మధ్యాహ్నానికి వార్నింగ్ లెవల్--1, అదే రోజు రాత్రికి వార్నింగ్ లెవల్--2 దాటే అవకాశం ఉందని తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద సెప్టెంబర్ 27 ఉదయం వార్నింగ్ లెవల్--1, సాయంత్రం వార్నింగ్ లెవల్--2 దాటే అవకాశం ఉందని అంచనా వేశారు. శబరి నదిపై కుంటా వద్ద సెప్టెంబర్ 26 ఉదయానికి వార్నింగ్ స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## ఏపీకి ఖ్యాతి తెచ్చేలా విశాఖ పెట్టుబడుల సదస్సు

-మొదటిపేజీ తరువాయి

సంబంధించి పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టాలన్నారు. 'ఇన్వెస్ట్ కడప' తరహా కార్యక్రమాలను అన్ని జిల్లాల్లోనూ నిర్వహిస్తే మరింతగా పెట్టుబడులను ఆకర్షించ వచ్చన్నారు. అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 26 వరకు రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించనున్నారు. ముందుగా విశాఖపట్నంలో అక్టోబర్ 7న ఏఐ, డేటా సెంటర్లు, ఐటీ -- ఫిన్ టెక్, సెమికండక్టర్స్, జీసీసీ, ఫార్మా, మెడ్ టెక్ ఫోకస్‌గా కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. అక్టోబర్ 12న కాకినాడలో మారిటైమ్, షిప్ బిల్డింగ్, కెమికల్స్, గ్రీన్ హైడ్రోజన్, అమోనియా, ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు ప్రయార్టీ ఇవ్వనున్నారు. ఇక అక్టోబర్ 16న గుంటూరులో గవర్నెన్స్, క్యాపిటల్ సిటీ డెవలప్మెంట్, అర్బన్ ఇన్ఫ్రా, క్వాంటం వ్యాలీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పైన... అక్టోబర్ 23న అనంతపురంలో ఏరో స్పేస్, డెఫెన్స్, ఆటోమోటివ్, నేచురల్ ఫార్మింగ్, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, రిన్యువబుల్ ఎనర్జీ.... అక్టోబర్ 26న తిరుపతిలో టూరిజం, హాస్పటాలిటీ, ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్, సెమి కండక్టర్, అడ్వాన్స్డ్ మెటీరియల్స్, ఆటోమోటివ్, స్పేస్, ఫుట్ వేర్ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ రీజినల్ కాన్ఫరెన్సులు జరగున్నాయి. రీజినల్ కాన్ఫరెన్స్‌లోనే ఎంవోయూలు చేసుకునేలా ఈసారి మార్పులు చేశారు... ప్రధానమైన కొన్ని ప్రాజెక్టుల ఎంవోయూలు సమ్మిట్‌లో చేసుకోవాలని... వివిధ అంశాలపై చర్చలకు ప్రాధాన్యతనిచ్చేలా అలాగే విశాఖ సదస్సు చేపట్టాలని నిర్ణయించారు.

## 1న మధ్యాహ్నం నుంచి ఇంటింటికీ పింఛన్ల పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

సమ్మె ఉన్న నేపథ్యంలో పింఛనుదారులకు ఎలాంటి అవస్థలు కలగకుండా ప్రభుత్వం ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు మంత్రి తెలిపారు. ఈ మేరకు అక్టోబర్ 1వ తేదీ ఉదయమే పింఛన్ల పంపిణీకి అవసరమైన నగదును విత్‌డ్రా చేసుకునేలా బ్యాంకులను అందుబాటులో ఉంచాలని ఔఆఇ (రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి)కి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. స్వర్ణ గ్రామం / స్వర్ణ వార్డు సిబ్బంది అక్టోబర్ 1వ తేదీ ఉదయం బ్యాంకుల నుండి నగదును విత్‌డ్రా చేసి.. అదే రోజు మధ్యాహ్నం నుంచే నేరుగా ఫింఛన్‌దారుల ఇళ్లవద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తారని మంత్రి కొండపల్లి స్పష్టం చేశారు. బ్యాంకు సెలవులు, సమ్మె కారణాల వల్ల పింఛన్ల పంపిణీ తేదీ, విధానంలో జరిగిన ఈ మార్పులను పింఛనుదారులందరూ గమనించి, పంపిణీ సిబ్బందికి మరియు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు.

# జిల్లాలో 70 మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటర్ల ఉచిత పంపిణీ





**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**దివ్యాంగుల సంక్షేమం మరియు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది..**

**ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి..**

**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 24 :** అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎం.వై.ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా ఢ వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ వయోవృద్ధుల సహాయ సంస్థ, అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో మూడు చక్రాల స్కూటర్ల ఉచిత పంపిణీని ఘనంగా నిర్వహించగా.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి, ఏపి దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు వసంత్ కుమార్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సహాయ కార్యదర్శి రాజేష్, సక్ష్యమ్ సేవా సంస్థ సెక్రటరీ విజయ భాస్కర్ రెడ్డి, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా ఢ వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం మరియు వారి సమగ్ర అభివృద్ధి కోసం పలు సేవలు, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడుతున్నాయన్నారు. గత కొన్ని నెలలుగా జిల్లాలో దివ్యాంగులకు సంబంధించి దివ్యాంగ శక్తి, పింఛన్ల పంపిణీ, వైద్య సహాయం, ఇతర ఆర్థిక లబ్ధి వంటి పలు కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టామన్నారు. జిల్లాలో 70 మంది దివ్యాంగులకు (ఒక్కక్క మోటారు వాహనం విలువ 1,20,000 రూపాయలు) మూడు చక్రాల స్కూటర్ల ఉచిత పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పెన్షన్ పొందుతున్న దివ్యాంగులలో ఇప్పటివరకు దాదాపు 70 శాతం మందికి యుడిఐడి కార్డుల జనరేషన్ మరియు పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఏ విధమైన సంక్షేమ పథకాలు, రాయితీలు, లేదా రాబోయే రోజుల్లో లబ్ధి పొందాలన్నా యుడిఐడి కార్డ్ ప్రాథమిక ఆధారంగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్క దివ్యాంగుడికి సేవలు అందాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని, ప్రజాప్రతినిధులు, సంఘాలు మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు యుడిఐడి కార్డ్ విశిష్టతపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రాబోయే రోజుల్లో దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్గా ఎంపిక చేయనున్నారని, ఆ మండలంలో?ప్రభుత్వ పథకాలన్నింటినీ 100 శాతం అందరికీ పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని,?జీవనోపాధి మరియు ప్రయాణ, ఇతర సమస్యలను గుర్తించి పరిష్కరించడం, ?మౌలిక వసతులు మరియు ప్రత్యేక అవసరాలను సమగ్రంగా నెరవేర్చడం వంటి పనులు చేపడతారన్నారు. ?దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, వారి రోజువారీ ఇబ్బందులు తొలగించేందుకు రెడ్ క్రాస్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, మరియు ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. సమాజంలో ఉన్న ప్రతీ దివ్యాంగుడికి సంక్షేమ ఫలాలు చేరేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

– లిఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం మరియు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, అనంతరం జిల్లాలో 70 మంది దివ్యాంగులకి మూడు చక్రాల స్కూటర్లను జిల్లా కలెక్టర్, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంస్థ చైర్మన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల వివిధ సంఘాల నాయకులు ప్రభుత్వం ద్వారా తమకు అందుతున్న పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల మరియు సహాయ సంస్థ, వసతి గృహాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రాజకీయాలు మానుకోండి వైసీపీ నేతలకు ఎమ్మెల్యే కాలవ హెచ్చరిక.

**అంకుశం న్యూస్ రాయదుర్గం రిపోర్టర్ సెప్టెంబర్ 24** వైసీపీ నేతలు చెత్త రాజకీయాలు మానుకుని రాయదుర్గం అభివృద్ధిని చూడాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు. రాయదుర్గం పట్టణంలోని డంపింగ్ యార్డులో జరుగుతున్న చెత్త శుద్ధీకరణ ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించారు. దశాబ్దాలుగా పట్టణంలో పేరుకుపోయిన సుమారు లక్ష టన్నుల చెత్తను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శుద్ధీ చేస్తోందన్నారు. ఇప్పటివరకు 87 వేల మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేశామని, మిగిలిన చెత్తను మరో మూడు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో డంపింగ్ యార్డును పరిశుభ్రమైన ప్రదేశంగా తీర్చిదిద్ది, ఆహ్లాదకరమైన పార్కును అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక నిధులు తీసుకొచ్చి రాయదుర్గం అభివృద్ధికి కృషి చేస్తుంటే, వైసీపీ నేత మెట్టు గోవిందరెడ్డి చెత్త అంశంపై రాద్ధాంతం చేస్తూ పట్టణ ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గడచిన రెండేళ్లలో చెత్త శుద్ధీకరణకు కూటమి ప్రభుత్వం చేసిన ఖర్చు కంటే, ఐదేళ్ల వైకాపా పాలనలో రాయదుర్గం అభివృద్ధికి చేసిన ఖర్చు చాలా తక్కువని గణాంకాలతో వివరించారు. డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను శుద్ధీకరించేందుకు రూ.8.54 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలో రోజువారీగా ఉత్పత్తి అవుతున్న సుమారు 29 మెట్రిక్ టన్నుల చెత్త తరలింపు, మరుగుదొడ్ల వ్యర్థాలను శుద్ధీకరించేందుకు మరో రూ.4.47 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో రాయదుర్గం పట్టణంలో చెత్త తొలగింపునకు భవిష్యత్తులో వచ్చే చెత్తను శుభ్రపరచడానికి సుమారు రూ.13.03 కోట్లు ఖర్చు చేయగా, ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం రాయదుర్గం అభివృద్ధికి ఖర్చు చేసింది కేవలం రూ.10.27 కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. వైకాపా ఐదేళ్ల పాలనలో రాయదుర్గం పట్టణానికి రూ.31.31 కోట్లు మంజూరు కాగా, రూ.8.15 కోట్ల విద్యుత్



బిల్లులు చెల్లించారని తెలిపారు. మరో రూ.10.27 కోట్లను రోడ్లు, మురుగునీటి కాలువలు, వీధి దీపాలపై ఖర్చు చేశారని పేర్కొన్నారు. నాడు-నేడు కింద రూ.6.74 కోట్లు, పట్టణ ఆరోగ్య కేంద్రాలకు మరో రూ.2.40 కోట్లు మాత్రమే వచ్చాయని తెలిపారు. వాస్తవాలు, లెక్కలను వివరించేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని, బహిరంగ చర్చకైనా లేదా ఇన్కెమెరా సమావేశంలో చర్చించడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. రాయదుర్గం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ సొంతమని, ప్రజల దీవెనలతో, చంద్రబాబు ఆశీస్సులతో రాయదుర్గం పట్టణాన్ని ఇతర పట్టణాలకు ఏ విధంగానూ తీసిపోని విధంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. రాయదుర్గం అభివృద్ధిని కోరుకునే పట్టణ ప్రజలు తమకు తోడుగా ఉండి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత డైరెక్టర్ టశీకశాల హనుమంతు,మాజీ కౌన్సిలర్లు కడ్డీపుడి మహబూబ్ బాషా,బుదురు తిప్పేస్వామి, రావుత్ రాజశేజర్,భలే శంకర్,గుద్దిటి లోకేష్,మోపురి అశోక్,పోరాళ్ల ధనర్జున,బంగి శంకర్, ఆటో వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.12.50 లక్షల విలువైన 3చక్రాల వాహనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత ...

**ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపిన ఎస్కేయూ కాంట్రాక్ట్ ఉద్యోగులు....**

**అంకుశం న్యూస్, రాప్తాడు, సెప్టెంబర్ : 24** ఈ సమీక్ష అనంతరం రాప్తాడు నియోజకవర్గానికి చెందిన 10 మంది దివ్యాంగులకు వంద శాతం సబ్సిడీపై మూడు చక్రాల మోటారు వాహనాలను ఎమ్మెల్యే పరిటాల సునీత పంపిణీ చేశారు. రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఈ వాహనాలను అందజేశారు. ఒక్కొక్క వాహనం విలువ రూ.1.25 లక్షలు కాగా, మొత్తం రూ. 12.50 లక్షల విలువైన వాహనాలను లబ్ధిదారులకు అందజేశారు. దివ్యాంగుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇప్పటికే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న 200 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు జీ.వో.నెంబర్.5 ద్వారా మినిమం టైం స్కేల్ (యమ్ టి ఎస్) వర్తింపజేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో లబ్ధి పొందిన ఉద్యోగులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు



అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పుట్టపర్తి లో‘సాయి గోకులం పార్క్, ఫుడ్ కోర్ట్’ ఘన ప్రారంభం

**ఆర్టీసీ డిపో వద్ద అధునాతన పార్క్, ఫుడ్ కోర్ట్ను లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

**పట్టణవాసులు, సందర్శకులకు ఇక ఆహ్లాదంతో పాటు నోరూరించే రుచులు అందుబాటులో**



**అంకుశం న్యూస్ పుట్టపర్తి,సెప్టెంబర్,24:** సత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ డిపో సమీపంలో నూతనంగా నిర్మించిన ‘సాయి గోకులం పార్క్’ మరియు ‘ఫుడ్ కోర్ట్’ గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వీటిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ... పుట్టపర్తి పట్టణ ప్రజలతో పాటు ఇక్కడికి వచ్చే యాత్రికులకు ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని అందించేందుకు ఈ పార్క్ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. కుటుంబ సమేతంగా వచ్చి సమయం గడిపేలా పార్క్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించారని, అలాగే సందర్శకులకు నాణ్యమైన ఆహారం అందుబాటులో ఉండేలా ఫుడ్ కోర్ట్ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.పట్టణ సుందరీకరణ లో భాగంగా ఆర్టీసీ డిపో వద్ద ఈ ప్రాజెక్ట్ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. పట్టణవాసులు, పర్యాటకులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ,మున్సిపల్ ప్రత్యేక అధికారి సువర్ణ,పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ జి. శ్రీనివాసులు,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, పుట్టపర్తి పట్టణ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సమీక్షలు కాదు... క్షేత్రస్థాయి సహాయం ముఖ్యం: మాజీ ఎమ్మెల్యే సత్తి



వాయుగుండం కారణంగా అనపర్తి నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలకు కొన్ని ప్రాంతాలు నీట మునుగుతున్నా.. ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా అనపర్తి మండలంలో వరదలు వచ్చిన ప్రతిసారీ మొదటిగా ముంపునకు గురయ్యేది దుప్పలపూడి గ్రామమేనని అన్నారు. వాయుగుండం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎస్సీ, బీసీ కాలనీల్లోని పేద ప్రజల ఇళ్లు మోకాళ్ల లోతుకు పైగా నీట మునిగిపోయాయని నీటమునిగిన ప్రాంతంలో పర్యటించి ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం నుంచి వరద నీరు ఊర్లోకి వస్తున్నప్పటికీ అధికారులు కానీ, కూటమి నాయకులు కానీ వచ్చి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం కేవలం వీడియో కాన్ఫరెన్స్లు, సోషల్ మీడియా ప్రకటనలకే పరిమితమైందని, క్షేత్రస్థాయిలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు వంట వండుకోవడానికి కూడా లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, పాత ఇళ్లు ఎప్పుడు కూలిపోతాయోనని భయంతో ఇక్కడ ప్రజలు ఉన్నారని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. రాత్రికి వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, ఇదే పరిస్థితి కొనసాగితే అనపర్తిలోని పంచాయతీ బోర్డు ఏరియా, రైల్వే స్టేషన్ అవతలి ప్రాంతాలు కూడా ముంపునకు గురవుతాయని హెచ్చరించారు.ఇప్పటికైనా సమీక్షా సమావేశాలు పక్కన పెట్టి, అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు పునరావాసం కల్పించి ఆహారం, ఇతర సహాయక చర్యలు అందించాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం తో దేవాలయాల అభివృద్ధి పై చర్చించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 24:** తాడేపల్లిలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తో, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ తో సమావేశమై, గొల్లల మామిడాడ శ్రీ కోదండ రామాలయంలో జరుగు శ్రీరామనవమిని స్టేట్ సెకండ్ ఫెస్టివల్ గా ప్రకటించాలని, బిక్కవోలు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం పునః నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరి అదేవిధంగా పుష్కరాల సందర్భంగా అనపర్తి నియోజకవర్గంలో జరగాల్సిన దేవాలయాల అభివృద్ధి గురించి చర్చించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.ఈ సమావేశంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కలపరపు బుచ్చి రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రతిభ ఉన్న మహిళ హాకీ క్రీడకు ప్రత్యేక శిక్షణ







**మహిళా సాధికారిక విభాగం డైరెక్టర్ విశాలఫెర్రర్**

**=ఋ హాకీ అకాడమీ 2026--27 ప్రారంభం!**

**ఎంపికైన 25 మంది బాలికా క్రీడాకారిణులకు విద్య, శిక్షణ, పోటీ అవకాశాల్లో సమగ్ర సహాయం**

**ఎంపికైన ప్రతిభావంతులైన క్రీడాకారిణులు ల కు ఈ ప్రాజెక్ట్ ద్వారా సహాయం**

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిఅనంతపురం, సెప్టెంబర్24** అనంతపురం జిల్లాలో ని ప్రతిభ ఉన్న మహిళ హాకీ క్రీడాకారిణులకు ప్రత్యేక శిక్షణ శిబిరము నిర్వహించడంతోపాటు ప్రతిభ ఉన్న మహిళలను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో హాకీ మహిళా శిబిరాన్ని ప్రారంభిస్తున్నామని విష ఫెర్రర్ అన్నారు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (=ఋ), గురుగ్రామ్, హర్యానాకు చెందిన పెర్నోడ్ రికార్డ్ ఇండియా ఫౌండేషన్ (ౖ=×ఖీ) భాగస్వామ్యంతో, 2026--27 సీజన్‌కు సంబంధించిన హాకీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ ప్రారంభ కార్యక్రమాన్ని గురువారం అనంతపురం స్పోర్ట్స్ విలేజ్ (=ఋ స్టేడియం)లో నిర్వహించింది. ఈ ఏడాది ప్రాజెక్ట్ ద్వారా అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన ఎంపికైన 25 మంది బాలికలకు పూర్తి స్కాలర్‌షిప్ అందించనున్నారు. ఇందులో విద్య, పోషకాహారం, వసతి, క్రీడా శిక్షణ మరియు పోటీ అవకాశాలు ఉంటాయి. దీని ద్వారా బాలికలు తమ విద్యను కొనసాగిస్తూనే క్రీడా రంగంలో తమ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన అవకాశాలను పొందనున్నారు.

ఈ ప్రారంభ కార్యక్రమంలో =ఋ మరియు ౖ=×ఖీ ప్రతినిధులతో పాటు కోచ్‌లు, క్రీడాకారిణులు పాల్గొని కొత్త సీజన్‌కు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి =ఋ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ శ్రీమతి విషా ఫెర్రర్, ౖ=×ఖీ సీనియర్ డైరెక్టర్ -- జూ= శ్రీమతి అనంతికా సింగ్, ౖ=×ఖీ లీడ్ -- జూ= శ్రీమతి మోనికా జైన్, ౖ=×ఖీ మేనేజర్ -- జూ= శ్రీమతి స్మృతి రియా పటార్, ౖ=×ఖీ అసిస్టెంట్ మేనేజర్ -- జూ= శ్రీ అశ్వని పాఠక్, =ఋ స్పోర్ట్స్ ఫర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు, =ఋ ఎలైట్ యూత్ స్పోర్ట్స్ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీమతి ప్రుతా డెకాటే, =ఋ జూ= మేనేజర్ విశాల్ వాటాంబే, =ఋ జూ= అసిస్టెంట్ మేనేజర్ శ్రీమతి రుచి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

"ముందుగా =ఋ తరఫునౖ=×ఖీ బృందానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల పిల్లలకు అందిస్తున్న మీ మద్దతు ఎంతో విలువైనది. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎంపికైన ఈ 25 మంది బాలికలకు లభిస్తున్న ఈ అవకాశం ద్వారా, వారు మరో 25 మంది బాలికలకు స్ఫూర్తిగా నిలిచి, తమ సొంత సమాజాల్లో ఆదర్శంగా నిలవాలని మేము ఆశిస్తున్నాము," అని =ఋ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ శ్రీమతి విషా ఫెర్రర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీమ్ జెర్సీలను ఆవిష్కరించి, క్రీడాకారిణులకు వాటిని అందజేశారు. అనంతరం ఈ ప్రాజెక్ట్‌కు సహకరిస్తున్న జిల్లా యంత్రాంగం మరియుౖ=×ఖీ బృందాన్ని సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతినిధులు క్రీడాకారిణులు మరియు కోచ్‌లతో వారి శిక్షణ, అనుభవాలు మరియు భవిష్యత్ కెరీర్ లక్ష్యాలపై ముచ్చటించారు.

"సమాజంలోని ప్రజలకు నేరుగా చేరుకుని పనిచేసే స్వచ్ఛంద సంస్థల కోసం మేము ఎప్పుడూ చూస్తుంటాము. అనంతపురంలో =ఋ చేస్తున్న అద్భుతమైన పనిని మేము గుర్తించాము. వారితో భాగస్వామ్యం కావడం, వారి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం మాకు ఆనందంగా ఉంది. ఈ రోజు ఇక్కడికి వచ్చి యువ క్రీడాకారిణులను కలవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ ఉత్సాహభరితమైన బృందంతో మాట్లాడి, వారితో కలిసి ఆడటం మాకు అద్భుతమైన అనుభూతిని ఇచ్చింది. బాలికలు పెద్ద కలలు కనాలి, విజయాన్ని సాధించేందుకు పట్టుదలతో ముందుకు సాగాలి, తమ ప్రయాణం ద్వారా ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలి," అని ౖ=×ఖీ సీనియర్ డైరెక్టర్ -- జూ= శ్రీమతి అనంతికా సింగ్ తెలిపారు. =ఋ మరియుౖ=×ఖీ మధ్య భాగస్వామ్యం ఏప్రిల్ 2025లో ప్రారంభమైంది. ఈ భాగస్వామ్యం ద్వారా యువ క్రీడాకారిణులకు హాకీలో తమ ప్రతిభను మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు, విద్యను కొనసాగించేందుకు అవసరమైన వనరులు, శిక్షణ మరియు అవకాశాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. "క్రీడలు మరియు విద్యలో మా అభివృద్ధికి నిరంతరం మద్దతు అందిస్తున్న పెర్నోడ్ రికార్డ్ ఇండియా ఫౌండేషన్ మరియు =ఋ బృందానికి మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాము. శిక్షణ, పోటీ అనుభవాలు, పోషకాహారం మరియు విద్య వంటి అంశాల్లో మద్దతు అందించడం ద్వారా నాణ్యమైన వాతావరణంలో ఆడటానికి, నేర్చుకోవడానికి మరియు ఎదగడానికి మాకు అవకాశం కల్పించారు," అని =ఋ హాకీ క్రీడాకారిణి ఎ. దివ్య తెలిపారు. 2026--27 సీజన్‌లో క్రీడాకారిణుల నిరంతర శిక్షణ, టర్ఫ్ మైదానాల్లో శిక్షణ మరియు పోటీ అనుభవం, వివిధ పోటీ టోర్నమెంట్లలో పాల్గొనే అవకాశాలతో పాటు వారి సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించనున్నారు. తద్వారా వారు తమ క్రీడా మరియు విద్యా లక్ష్యాల వైపు ముందుకు సాగేందుకు అవసరమైన మద్దతు పొందనున్నారు.

పెర్నాడ్ రికార్డ్ ఇండియా భాగస్వామ్యం గురించి

=ఋ మరియు పెర్నాడ్ రికార్డ్ ఇండియా ఫౌండేషన్ (ౖ=×ఖీ) గత రెండు సంవత్సరాలుగా జిల్లాకు చెందిన బాలికలకు రెసిడెన్షియల్ హాకీ శిక్షణ మరియు విద్య ద్వారా సహకారం అందిస్తున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా ఎంపికైన క్రీడాకారిణులకు సమగ్ర సహాయాన్ని అందిస్తూ, వారి క్రీడా ప్రతిభను కొనసాగిస్తూ అభివృద్ధి చేసుకోవడానికి మరియు హాకీలో అత్యున్నత స్థాయికి చేరుకునే లక్ష్యాన్ని కొనసాగించేందుకు అవకాశాలను కల్పిస్తోంది.

# క్రీడలకు మంచో ఫెర్రర్ ఒక వరం





**క్రికెట్ లో రాణించి పేరు ప్రఖ్యాతులు తీసుకురండి**

**రాయదుర్గంలో క్రికెట్ సెలక్షన్స్ కు భారీ స్పందన**

**క్రికెట్ అభివృద్ధి మచ్చా రామలింగారెడ్డి విశేష కృషి**

**రాయదుర్గంలో =ఋ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు**





**అంకుశం న్యూస్ రాయదుర్గం సెప్టెంబర్ 24** కరువు నేల అనంతపురం జిల్లాకు ఆర్డిటి మంచు ఫెర్రర్ క్రీడలకు ఒక వరం లాంటివారు అని గ్రామీణ ప్రాంతాల్లో యువ క్రికెటర్లు క్రీడాకారులను గుర్తించేందుకు అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నారని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అనంతపురంలో నిర్మించారని ఆర్డిటిని అభినందిస్తున్నానని క్రికెట్లో రాణించి జిల్లాకు రాష్ట్రానికి ఎంపికై పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి అనేక సంవత్సరాలుగా మచ్చ రామలింగారెడ్డి విశేషంగాకు చేస్తున్నారనిప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాస్ సూచించారు రాయదుర్గం పట్టణంలోని జూనియర్ కాలేజీ మైదానం నందు ఆర్డిటి ఆధ్వర్యంలో రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు సభకు మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సెలక్షన్ కమిటీ సభ్యులు యుగంధర్ ప్రదీప్ ప్రవీణ్ కుమార్ షాకీర్ ఆర్డిటి కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ ఆర్డిటి ఎటి ఎల్ స్కూల్ హెడ్మాస్టర్ కోచ్ హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సభాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జిల్లా చరిత్రలో మొట్టమొదటిసారిగా రాయదుర్గంలో క్రికెట్ సెలక్షన్లు నిర్వహిస్తున్నామని దీని ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రికెటర్లను గుర్తించాలన్న లక్ష్యంతో ఆర్డిటి ఆధ్వర్యంలో రూరల్ క్రికెట్ టాలెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా వ్యాప్తంగా 14 ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించి అక్కడ ప్రతిభ ఉన్న గ్రామీణ క్రికెటర్లను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరుగుతుందని మచ్చ రామలింగారెడ్డి వివరించారు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ మచ్చ రామలింగారెడ్డి తనకు ఎన్నో సంవత్సరాలుగా 35 సంవత్సరాల కు పైగా తెలుసునని క్రికెట్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ఎందరో క్రికెటర్లను తయారు చేశారని మహిళా క్రికెట్ ను రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో ప్రారంభించిన చరిత్ర మచ్చ రామలింగారెడ్డి ది అని అటువంటి వారి నాయకత్వంలో రాయదుర్గంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అని కాల్వ శ్రీనివాస్ అన్నారురాయదుర్గం లాంటి ప్రాంతంలో ఇటువంటి కార్యక్రమం మొట్టమొదటిసారిగా నిర్వహించినందుకు ఆర్డిటి సంస్థని అభినందిస్తున్నానని క్రికెట్ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఇక్కడ ప్రతిభ ఉన్న క్రికెటర్లను ఎంపిక చేసి వారికి ఉత్తమ శిక్షణ ఇవ్వడం ఒక శు భ పరిణామం అని కాలువ శ్రీనివాసులు అన్నారు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కాలువ శ్రీనివాసులు సూచించారు రాయదుర్గం ప్రాంతంలో ప్రతి ఏడాది మేము క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుంటామని ఇటువంటి సెలక్షన్లు రాయదుర్గంలో నిర్వహించడంతో రాబోవు రోజుల్లో ఇక్కడ కూడా జిల్లాను స్థాయి క్రికెటర్లు రాష్ట్రస్థాయి క్రికెటర్లు తయారయ్యే అవకాశం ఉందని అందుకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని కాలువ శ్రీనివాసులు హామీ ఇచ్చారు సమావేశం అనంతరం కాలువ శ్రీనివాసులు ను మచ్చ రామలింగారెడ్డి ఘనంగా సన్మానించారు అనంతరం కాల్వ శ్రీనివాసులు క్రికెటర్లను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి లాంఛనంగా క్రికెట్ సెలక్షన్ ప్రారంభించారు

## చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం అందించాలిలి

**అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన**

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్ల మధుసూదనరావు, ఉండవల్లి గాంధీ బాబులులి**





**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 24:-** అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు సంపూర్ణ పోషణలో భాగంగా గుడ్లు, పాలు వంటి పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్ల మధుసూదనరావు, ఉండవల్లి గాంధీ బాబు అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు జిల్లాలో రెండు రోజుల పర్యటన సందర్భంగా అనంతపురం పట్టణంలోని కృపానందనగర్-2, అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ....ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు అందించే పౌష్టికాహారం పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలు, స్టెంటెడ్ పిల్లలకు కూడా అంగన్వాడీ కేంద్రాలలో ఆహారం తినేలా చూడాలని, వారికి ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను వేయించి క్రమం తప్పకుండా పౌస్టికాహారం ఇవ్వాలన్నారు. బాలామృతం, గుడ్లు, పాలు, బియ్యం, కందిపప్పు, నూనె క్వాలిటీని పరిశీలించి ఇవన్నీ పిల్లలకు గర్భిణీలకు, మహిళలకు, బాలింతలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్ వాడి కేంద్రంలోని హాజరు పట్టిని ఇతర రిజిస్టర్లను పరిశీలిస్తూ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు చిన్నారులను ఆప్యాయంగా దగ్గరికి చేర్చుకుని పిల్లలతో ముచ్చటించి, వారికి ఉన్న లెర్నింగ్ స్కిల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాజిదా బేగం, సిడిపిఓ శ్రీదేవి, డి సి పి ఓ మంజునాథ్ పాల్గొన్నారు.

## అస్సాం సీఎంకు విజయవాడ దసరా ఉత్సవాల లకు రండి

**ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ దర్శనంతో పాటు 'విజయవాడ ఉత్సవ్'కు రావాలని ఆహ్వానం**

**అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మతో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రత్యేక భేటీ**



**(అంకుశం ప్రతినిధి విజయవాడ సెప్టెంబర్ 24** విజయవాడ దసరా నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాల్సిందిగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వ్యక్తిగతంగా ఆహ్వానం అందించారు. అస్సాం పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి సత్యకుమార్, ఎంపీ చిన్ని.. విజయవాడ దసరా ఉత్సవాల విశిష్టతను వివరించారు. ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకుని, విజయవాడ దసరా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని అస్సాం సీఎంను కోరారు. ఈ సందర్భంగా దసరా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు.విజయవాడ నగర సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటే లక్ష్యంతో నిర్వహించనున్న లి'విజయవాడ ఉత్సవ్'లికు కూడా హాజరుకావాలని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను మంత్రి సత్యకుమార్, ఎంపీ చిన్ని ఆహ్వానించారు. విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను కూడా ఈ సందర్భంగా అందజేశారు.ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయం, విజయవాడ నగరానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యత, నగర సాంస్కృతిక ప్రత్యేకతలను ప్రతిబింబించేలా విజయవాడ ఉత్సవ్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రి, ఎంపీ వివరించారు. విజయవాడ దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ ద్వారా నగర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని దేశవ్యాప్తంగా మరింతగా పరిచయం చేయనున్నట్లు తెలిపారు.

అస్సాం ముఖ్యమంత్రితో పాటు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి అశోక్ సింఘాల్, సీఎస్ డాక్టర్ రవి కోటలను కూడా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని కూడా విజయవాడ దసరా నవరాత్రి ఉత్సవాలు, 'విజయవాడ ఉత్సవ్'కు ఆహ్వానించారు.విజయవాడను ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా మరింతగా అభివృద్ధి చేయడంతో పాటు దేశవ్యాప్తంగా నగరానికి ఉన్న ప్రత్యేకతను చాటే కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) చొరవ తీసుకుంటున్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడకు వచ్చే భక్తులు, పర్యాటకులకు ఆధ్యాత్మికతతో పాటు నగర సాంస్కృతిక వైభవాన్ని పరిచయం చేసేలా కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**70 మంది రోగులకు చికిత్సలు**

**20 మంది ఆపరేషన్ కు తరలింపు**



బుక్కరాయ సముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 24 పుష్పగిరి కంటి వైద్య ఆసుపత్రి నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

గురువారం ఉదయం మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయం నందు ఉన్న బండి పాలి క్లినిక్ ఎండి బండి రుద్రేశ్, తిప్పే స్వామి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కంటి వైద్య శిబిరానికి రిటైర్డ్ నేత్రాధికారి ప్రసాద్ హాజరయ్యారు. 70 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు, రక్త నమూనా పరీక్షలు, బీపీ, షుగర్, వంటి వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. 20 మంది పేషెంట్లను ఆపరేషన్ కు తరలించారు. బుక్కరాయసముద్రం నుంచి కడపలోని పుష్పగిరి కంటి వైద్య ఆసుపత్రిలో వీరికి ఆపరేషన్ చేస్తారని వైద్యులు ప్రసాద్ తెలిపారు. అన్ని ఖర్చులు ఉచితంగా ఆసుపత్రి ఏర్పాటు చేస్తుందన్నారు. మండలంలోని గ్రామాల్లోని ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి మండల కన్వీనర్ అశోక్ కుమార్ బుక్కరాయసముద్రం మాజీ సర్పంచ్ సరిత, బండి సుబ్రమణ్యం, చెరుకూరి ఆది, బండి పాలి క్లినిక్ సిబ్బంది వైద్యులు రాఘవ విజయభాస్కర్ సుబ్బరాయుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.